అమృత్‌కిరణ్ కథల పోటీలో తృతీయ బహుమతి (రూ. 1,000/-) పొందిన కథ

# కలహాంతరిత

జానకి రాజ్

'ప్రపంచంలోకెల్లా ఘోరమైన పిచ్చిదీ, మీటర్లమందాన కొవ్వుపట్టిందీ, ఉత్త చెత్తదీ, పరమ సన్నాసిదీ... అంటూ ఏదైనా సరే అసలుంటుందా అనీ?... ఇదసలే మాయదారి లోకం కదా...ఉండే ఉంటుందిలే...!

అయినా...

ఎంత డైవర్ట్ చేద్దామనుకుంటే... అంత అసంబద్ధమైన ఆలోచన్లొస్తాయేంటీ వెధవ బుర్రకి? కొంపదీసి... ఆదమర్చి ఉండగా ఏ సూపర్ పవర్ పిచ్చికుక్కో సుతారంగా కర్చిపోలేదు కదా!'

తన్లోతాను గొణుక్కుంటూ గేటు తీస్కుని లోపలికి నడిచింది చంద్రవదన.

ఇంటి గుమ్మం ముందు లైటేసిలేదు!

'ఈ రసికావతంసుల వారికింకా లోకోద్ధరణ కార్యక్రమం ముగిసినట్టు లేదు.'

గొళ్ళేన్ని పట్టుకుని గన్నవరం సింపంది లా వేళ్ళాడుతోన్న తాళాన్ని చూసేక ఎప్పట్లాగే విసుక్కుంది.

"అంత పెద్ద తాళం వెయ్యకు! నిధినిక్షేపాల కోసం ఏ అర్ధరాత్రో ఏ దొంగ వెధవో దూరి- ఏం దొరక లేదన్న కక్షతో పొడిచిపోయినా దిక్కులేదు."

అని ఆమె నెత్తీనోరూ కొట్టుకున్నా అతనంతే-

'ఈ మాత్రం జాగ్రత్త అతడు మిగతా విషయాల్లోనూ పాటిస్తే... మహదానందం పట్టలేక ఏళ్ళ క్రిందటే తను బాల్చీ తన్నేసేదేమో'

మరోదారిలేక మనసులోనే తెగగించుకుంటోంది,

"ఇంతాలస్యం అయ్యిందేం? షాపింగ్ కెళ్ళారా?"

అడ్డమైన చెత్తతో... ఓ మోస్తరు బస్తాలా మారిన పర్స్‌లో- తాళం చెవికోసం తంటాలు పడ్తోందల్లా, పక్కింటి నోసీపార్కర్... ప్రణయవల్లి స్వరానికి నిటార్రైంది!

'హబ్బే- ఒళ్ళు కొవ్వి, బస్టాపుని కాబరేతో ఊపివస్తున్నాను! డామ్ యువర్ ఇంక్విసిటివ్‌నెస్! వైడోంట్యూమైండ్ యువరోన్ గాడ్డామ్డ్ బిజినెస్!-'

మనసులో కసిదీరా తిట్టుకుని... పైకి మాత్రం లేని నవ్వును మూతికతికించుకుని...

"అబ్బే అదేం కాదండి! బస్సుదొరక్క!" నసిగింది.

మొహమాటానికిలా 'ఏహెహే' అని నవ్వి తగలడి కాదూ కొంపమీదికి తెచ్చుకుంటోంది?

"మీవారు కన్పించలేదెంచేతో...?"

ఈ దెబ్బకి చంద్రవదనల్లా సగం కాలిన చెక్కపేడయ్యింది!

"రాత్రంతా గాడిదగుడ్లు ఉండవని నేనూ... ఉంటాయని తనూ తన్నుకు చచ్చాం... బహుశా వెదకటాన్కి పోయుంటారు!"

జోకో... వెటకారమో అర్థంగాక వెర్రి చూపులు చూస్తూ మాయమైందా శాల్తీ.

లేకపోతే... బూజుపట్టిన భూత్ బంగ్లాలా ఉండే మొహాలు ఈయన పేరెత్తగానే బకింగ్ హామ్ పాలెస్లెందుకై పోవాలీ!

'పైపెచ్చు... మారథాన్ రేస్లొంచీ బయటికీడ్చుకొచ్చినట్టు ఒహటే గుండెల్ని పొంగించటం... మాయదారి జబ్బు కాపోతే...'

'పైగా ఇట్లాంటి సన్నాసి కేసులు సవాలక్ష! ఎవర్నని ఏం లాభం! తన బంగారం కాకి బంగారమైనప్పుడు!'

నిస్త్రాణగా ఉన్నా... ఏదో వంటయిందనిపించి బాత్రూంలో దూరేంతవరకూ కచ్చకచ్చగా తిట్టుకుంటూనే ఉంది చంద్రవదన.

★ ★ ★

"నన్నూ, నా కంప్యూటర్ మైండ్‌నూ ఇన్సల్ట్ చేస్తున్నావ్" అని మొగుడు చిందులేసి రాగాలు తీసినా... ఎందుకో నమ్మకం చాలక ఏమాత్రం తేడారానీకుండా తను మూడేళ్ళనుండీ మానేజ్ చేస్కొస్తోంది. మరి తన లెక్కెక్కడ తప్పిందబ్బా?

నిన్న సాయంత్రం గైనకాలజిస్టు దగ్గరకెళ్ళినప్పట్నుంచీ ఇప్పటిదాకా ట్రిలియన్ టైమ్సన్నా ఆ విషయాన్ని తర్కించి ఉంటుంది చంద్రవదన!

ఇంగ్లీషునొదిలి ఇలా లెక్కల్లోకి అడ్డదిడ్డంగా దూరినందుకు పనిష్మెంటులా... క్లాసులో రెండు మూడుసార్లు ఎన్నడూలేంది... తుక్కుగా నవ్వుల పాలైంది... పిల్లల ముందు!

'ఇంకా బొప్పివేషాలు మానని బాచిరాలు గాయికి... అప్పుడే కీ... బే... అంటూ పిల్లకుంకలా? అబ్సర్డ్!' అనుకుంటోందామె.

ఆ సాయంత్రం...

చిదిమితే అమాయకత్వంకారే మొగుడి మొహం చూడగానే... కక్షలూ... కార్పణ్యాలూ పక్కనెట్టి, అసలు సంగతిని ఊరించీ... ఊరించీ చెప్పాలన్పించింది.

మనసు గాల్లో కుప్పిగంతులేస్తూంటే హడావుడిగా...


'సిన్మా... సిన్మా...' అంటూ ప్రయాణం కట్టించింది అతడిచేత.

లేత గులాబీ రంగు షిఫాన్ చీరలో.... మోడర్న్ మోహినిలా తయారై తలుపుకి తాళం కప్ప బిగించి... కీ పర్సులో వేస్తూ తలెత్తేసరికి.... కన్పించిందా దృశ్యం.

'ఎరగని వాళ్ళుచూస్తే... ఇదేదో క్లబ్ డాన్సు రిహార్సలనుకునేలా బెణికింది చీలమండో... మోకాలిమండో మర్చిపోయినట్టు. కాస్తటూ ఇటూగా చీర ఊరువుల దాకా లాగేసి మరీ చూపించేస్తూ...' ప్రణయవల్లి చూసి చూసి దీనికేదో రోజు పీపాడు ఎండ్రినో, ఎకలెక్సో తాగించేస్తాను.

పోని ఆవిడకదో రోగమనుకుందాం... ఇతడికేం పోయే కాలం? ప్రపంచంలోని వైద్యశాస్త్రాన్నంతా ఔపోసన పట్టిన వాడిలా కళ్ళు తాటికాయలంత చేస్కుని ఆ చూట్టవేంటీ...? మళ్ళీ పత్తిత్తులా 'ఆంటీ. శాంటీ' అంటూ చెత్త వరసలు!'

అట్లకాడకాల్చి మొగుడికి అంటా వాతెట్టా



లన్నంత పూనకమొచ్చినా... దిగిమింగి భాస్కర్ చెయ్యందుకుని సినిమాకెళ్ళింది!

విధి బలీయంకదా! పాపం సినిమాహాల్లో కొలీగ్ రమాపాండే రూపంలో ఎదురై భాస్కర్ని దారుణంగా కాటేసింది!

ఈ మధ్యకాలంలో భార్య ఎందుకలా ఉన్నట్టుండి ఎక్సెంట్రిగ్గా మార్తోందో అర్థంగాక, ఏమ్మాట్లాడ్తే ఎక్కడ బైక్ మీంచి దూకి ఛస్తుందోనని భయమేసి నోరుకుట్టుకుని ఇంటికాడదించాడు.

కోపంతో ఒళ్ళంతా వణుకుతూంటే... తాళాన్ని తీసి తలుపుని ఫెడీల్మని తన్నింది!

ఆ దెబ్బకి తలుపు బార్లా తెర్చుకోవటమే గాక- భాస్కర్కి జ్ఞానోదయమై... 'చందూ', అంటూ తలుపు చేరేలోగా మరో తన్ను లోపల్నుండీ తన్ని దఢేలున బోల్టు పెట్టేస్కుంది.

లోపల ఆమె ఏంచేస్తుందో అతడూహించ గలడు.

"ఈ ఆడాళ్ళకి ఇన్స్టింక్ట్స్ పన్జేసినంత షార్ప్‌గా మరింకేం పన్జెయ్యక పోవటమనేది, మగాళ్ళకి దేవుడిచ్చిన శాపాల లిస్ట్‌లో మొట్టమొదటిది!... ఎవడో నొటోరియస్ వుమనైజర్ని చూసి నట్టు అంత క్రూరంగా చూస్తుందేమిట్రా బాబూ?"

విసుగూ, నీరసం ఒకేసారి దాడిచేసి నట్టయి, మెట్లమీద కూలబడి పోయాడు భాస్కర్.

★ ★

'దుర్మార్గుడు... పరమనీచుడు- ఎంతటి తింగరదెయ్యం పట్టకపోతే తనలా నొచ్చుకుంటుందని తెల్సీ... అవేపన్లు పదే పదే కళ్ళముందుకొచ్చి మరీ చేస్తాడు!' తిక్కతిక్కగా ఉందామెకి.

'ఏమైపోతారు చివరకు తామిద్దరూ! కిండర్ గార్టెన్ పిల్లల్లా తిట్టుకుంటూ... పాడుచుకుంటూ... ఏడ్చుకుంటూ జీవితాంతం మనశ్శాంతి లేకుండా గడిపేస్తారా?'

ఏడ్చి ఏడ్చి కళ్ళెర్రబడి వాచిపోయాయి.

ఈ మనిషికోసం ఎంత తపించింది! అప్పటి ఆ ఆరాటం... అలజడీ తాపత్రయం అంతా ట్రాషేనా? ఇప్పటి విసుగూ... భయం... అనుమానం... ఇవే నిజమా?

ఐదేళ్ళయినా తిరక్కుండానే తనప్రేమ తలకొరివి పెట్టించుకునే స్థితికొచ్చేసిందా అనుకుంటే, ఆమెకి చచ్చేంత రోషంగా ఉంది!

'దొంగపీనుగ! తనకంట్లో నలుసుపడి నీరూర్తే... ఫిట్సొచ్చినట్టే లుంగలు చుట్టుకుపోయేవాడు ఒకనాడు! ఎప్పుడైనా తను కడుపు నొప్పితో మూల్గితే... ఇంకేవుందీ పురుడే అనుకునేంతగా హైరానా పడేవాడు!'

'మరిప్పుడు నన్నేనాడూ లాలించి ఎరుగనట్టు... అంతస్తబ్బుగా ఉంటావేం? నిన్నంతగా విసిగించానా? లేక నీకే నేనంటే వెగటొచ్చిందా?'

'గొప్ప గొప్ప బరువుల్తో వీరసెక్సీగా కన్పించే నీ గుమ్మడితీగ ఇప్పుడు కాక్టస్సయిపోయిందా?'

తలతిప్పి టేబిల్ మీదున్న ఫొటో ఫ్రేమ్ని చూసింది.

'ఈ'... అంటూ చిగుళ్ళు కన్పించేలా, బుగ్గల్ని గుంటలు పడేస్కుని ఒళ్ళంతా కళ్ళుగా... ఎంతవెదికి కొసినా... కన్పించీ... కన్పించక దోబూచులాడే జాజిమొగ్గలంత మిస్సువస్తా ఉన్న అతని నవ్వు చూస్తే... క్షణకాలం కోపం కరిగి... ఆ ఫ్రేమ్ని చేతుల్లోకి తీస్కుని, గుండెలపై పెట్టుకుంది.

ప్రారబ్దంకొద్దీ... ఈమధ్య ప్రతి అర్ధమైన ఆడబుర్రకీ ఈస్థటిక్ సెన్సెక్కువైపోయి తనిలా దివాళా తీసిందిగానీ... అలనాడు అతడి నవ్వులోని రమ్యతని డిస్కవరీ చేసినందుగ్గానూ స్నేహబృందంలో... 'చంద్రవదనా ది గ్రేట్'గా పరిగణింపబడలేదూ?'

'అందరికీ శరీరంలో ఏదో ఒక ప్రత్యేకమైన చోట ఉండే ఎరోజినస్ జోన్... తనకేంటో గమ్మత్తుగా, తన ఒంట్లో కాకుండా.... అతని నవ్వులో ఉందనిపిస్తుంది!'

జేడ్తో చెక్కినట్టుండే పల్చని చెంపలకి నొక్కులూ... పెదవికి దిగువగా గడ్డంపై సిరిసెనగపప్పు బద్దంత పుట్టుమచ్చా... అదేంటో చూసినప్పటి మాట అటుంచి... కనీసం ఏమరుపాటుగా ఉన్నప్పుడు మదిలో మెదిలినా సరే తనకి అక్కడెక్కడో మోయిస్ట్గా అయిపోతుంది.

ఇప్పటికీ అదే పరిస్థితైనా... ఎటొచ్చీ కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రం కిరోసిన్ పోసి అంటించినట్టు మండుకు పోతుంది!

"ఒసేవ్... అంత సెక్సప్పీలున్న మగాణ్ణి కట్టుకోకే! భయాలూ ఆలోచన్లూ పెరిగి ఏదోరోజు టపాకాయలా పేలిపోతావ"ని చెలులంటే ఏమో అనుకుంది... అవేమాత్రం సత్యదూరం కావన్పించి వాపోయింది!

★ ★ ★

## డాన్సు

షాపువాడిని అడిగాడు రామం.

"ఏమిటీ...'బ్రేక్డాన్సు చిచ్చుబుడ్లా..' ఏదీ కాల్చిచూపించు."

"అదేం డాన్సు చేయదండీ... మనమే డాన్స్ చేస్తూ కాల్చుకోవాలి.

-కె.వి.మధుసూదనరావు,కాకినాడ.

'నేను సహనంగా ఉన్నాను. నేను సహనంగానే ఉన్నాను!' సెల్ఫ్ హిప్నాటిజం ప్రాక్టీసు చేస్కుంటోందల్లా... తలుపు చప్పుడుకి ఉలిక్కిపడి లేచెళ్ళి తీసింది.

ఏ కళనున్నాడో....

"ఎప్పుడొచ్చావురా"... అంటూ పలకరించాడు భాస్కర్.

చేతిలోని బ్రీఫ్కేసు, బెడ్రూంలో భద్రపరిచి... చల్లటినీళ్ళతో తిరిగొచ్చేసరికి.... అతడు కుర్చీలో జార్లబడి కూర్చుని కన్పించాడు.

చాలా అలసిపోయి ఉన్నాడని ఆ కూర్చున్న తీరే చెప్తోంది.

మరుక్షణం... ఆమె నవనీతమైపోయింది. ఎటువంటిదనేది అప్రస్తుతం... బేసిగ్గా స్త్రీయే కదా!

బూట్లువిప్పి.... సాక్సు తీసేసింది.

కుర్చీవెనగ్గా వెళ్ళి... సుతారంగా టై తీసేసి... షర్ట్ బయటికిలాగి బటన్స్ తప్పించింది. పాంట్ మీద చెయ్యి వేసేసరికి...

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు!

"ఇంతోటి నలకూబరుణ్ణిప్పుడెవ్వరూ రేప్ చెయ్యబోవట్లేదులే!"

మొహం ముటముటలాడిస్తూ... బెల్ట్ తీసేస్కుని వెళ్ళబోతోందల్లా... ఒక్క గుంజుకు వెళ్ళి అతని ఒళ్ళో పడింది!

నడుంచుట్టూ చేతులు బిగించి ఆమె మెడవంపులో మొహం చేర్చి గాఢంగా ఆఘ్రాణించాడు.

"ఏయ్! నీ ఒళ్ళు తగిల్నప్పుడల్లా... జాజిపూల గంపలో... తలమునకలుగా కూరుకుపోయినంత హాయిగా ఉంటుంది తెల్సా?..."

ఒళ్ళంతా అదోరకం బాధకి తడిసిముద్దయినట్లయింది చంద్రకి!

"ఇడియట్... అసలేం ముట్ట కుండానే అర్గాజం తెప్పించడం నీకు బాగా తెలుసు!" ముద్దు ముద్దుగా కసిరిందతణ్ణి!

## ముసలి హీరో హీరోయిన్లు

ఈ మధ్య బాలీవుడ్లో ఒక జోక్ని చెప్పుకుని అందరూ నవ్వుకుంటున్నారు.

అదేంటంటే 'ప్రస్తుతం ఇండస్ట్రీలో ఉన్న అత్యంత ముసలి హీరో హీరోయిన్లు ఎవరంటే.. అనిల్కపూర్, జాకీష్రాఫ్, మనీషా కొయిరాలాలు!

ఎందుకంటారా వాళ్ళు ముగ్గురూ '1942 ఏ లవ్ స్టోరీ--లో నటించారు కదా! అంత పాత కథ కాబట్టి వాళ్ళు కూడా అంత ముసలి వాళ్ళు అయి నట్టన్నమాట! అని సరదాగా నవ్వుకుంటున్నారు సినీ జనాలు.



-మౌర్య.

## వాదన

"మనం కేసు గెలిచాం, ఇప్పుడు చెప్పు నువ్వు పదివేల రూపాయల దొంగతనం చేశావా?" అడిగాడు లాయర్.

"నిన్న కోర్టులో మీ వాదన విన్న తర్వాత నాకు కూడా చెయ్యలేదేమోనన్పిస్తోన్నదండి!" అన్నాడు సురేష్.

-పి.మురళీకృష్ణ,
హైదరాబాద్.

---

ఇంకాస్సేపుంటే... ఏలోకాల్లో తేలేవాళ్ళో చెప్పటం కష్టమయ్యేధిగానీ...

"ఒక్క నిముషం"... అంటూ భాస్కర్ తన ట్రౌజర్ పాకెట్లోంచి ఓ చిన్న బాక్స్‌తీసి... భద్రంగా టేబిల్ మీదుంచేసరికి...

రసాభాసయి పోయింది.

అతడి గడ్డంమీది మచ్చని నాలుకకొసతో నాకుతూ... స్త్రీ సహజమైన కుతూహలం ఆపుకోలేక...

"ఏంటది బాచీ!..." అడిగింది.

"ముక్కుపుడక!"

"హేయ్... నాకు ముక్కు పుడకెందు కబ్బా..."

ఆశ్చర్యంతో ఆమె కుదిపితేగానీ... తనెంత ఘోరమైన తప్పుచేశాడో అర్ధం కాలేదు భాస్కర్‌కి.

కోపంతో లేచిపోబోతోన్న చంద్రవదనని ఇంకాస్త నొక్కిపట్టుకున్నాడు.

"ముందది ఎవరికో చెప్పు!"

తెగులు తగిల్న కోడిలా గింజుకుంటున్న భార్యని చూసేసరికి... కోరిక కరిగి... అస్థానే చిరాకొచ్చింది!

"చెప్తేగానీ పక్కలోకి రావటానికి మూడ్ రాదా?"

ఆ వెటకారానికి ఆమెకి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి!

"ఛీ... ఎంతసహ్యంగా మాట్లాడ్తున్నావో అర్ధమౌతోందా?"

"నోర్ముయ్! ప్రేమ ఒలకబోసేది నువ్వు... కవ్వించేది నువ్వు... తీరా వెర్రి వెధవలా రెప్పాం డయ్యేసరికి... 'ఛీ.పో' అని పురుక్కింద తోసేసేది నువ్వు! ఫో... పోయి ఒంటరిగా పడుకుని ఆలోచించు కో...ఎవరు ఎవర్తో అసహ్యంగా ప్రవర్తిస్తున్నారో... ఆశలు చంపేస్తున్నారో అర్ధం అవుతుంది."

మొహం చెవులూ ఎర్రగా చేస్కుని బాత్రూంలోకెళ్ళి తలుపేస్కున్నాడు.

"చి ఛీ... ఇలాంటి పెంటడికా తలంటి పోసి... ఆనక పాదాలను వేణ్ణీళ్ళతో మసాజ్ చేద్దామనుకుంది..." పళ్ళు నూరుకుంది చంద్రవదన.

'అదెవత్తో తనకి అనవసరం! కాని ఓ ముక్కు పుడక సెలక్ట్ చేయటం కోసం ఇప్పటిదాకా ఊరంతా చెడతిరిగేసేంత గజ్జెవిట్రా పరాత్పరా!... ఆఖరికి తనగతి... హార్మోని పెట్టె మెళ్ళో వేస్కుని 'చందన చర్చిత నీల కళేబర' అంటూ... ఈ అపర కేళీలోలుణ్ణి స్తుతించాల్సిన స్థాయికి దిగజారదుకదా!'

★ ★ ★

పన్నెండు గంటల ప్రాంతంలో ప్యూన్ తీస్కొచ్చిన స్లిప్పులోని విషయం చదివిన కాణ్ణుంచి... ఏదోగా ఉంది చంద్రవదనకి.

'హాఫ్‌డే లీవ్ పెట్టి సంగీత్‌కి రా... ఎదుర్చూ స్తూంటాను - బాచి.'

ఆకాస్త విషయం అర్ధమయ్యేసరికి తలప్రాణం తోకకొచ్చింది. మరతని చేతివ్రాత పాళీప్రాకృతంలా ఉంటుందామెకి.

'రక్షించాడు దేవుడు లవ్‌లెటర్లు రాసే అలవాటివ్వకుండా చేసి.' అనుకుంది.

ముందు వెళ్ళొద్దనుకుంది. వెళ్ళినా నాల్గుదులిపేసొద్దామనుకుంది.

అవేవీ నచ్చక... కాసేపు తలగోక్కుని వెళ్ళటానికే నిర్ణయించుకుంది.

★ ★ ★

'డర్టీ డాన్సింగ్' సినిమా.

అప్పటికే కాస్త మొదలైంది.

'పోస్ట్‌గ్రాడ్యుయేషన్ వెలగబెట్టే రోజుల్లో... ఇదే సిన్మాకి మాట్నీకోసం బయల్దేరి... ఫష్టో తర్వాత సెకండ్షో వర్సబెట్టి చూసి పర్సులు దులుపుకుని. ఆటోలో హాస్టల్ చేరేలోగా... జెన్నిఫర్‌గ్రేని అసూయతో చిత్రహింసలెట్టి... ఏట్లోకీడ్చి... ఎవరికి తోచిన విధంగా వాళ్ళు పాట్రిక్ స్వేజీని ఊహల్లో సెడ్యూసున్నర చేసిపారేస్తూ... చివరకి వార్డెన్ వీరంగంతో ఇహలోకాని కొచ్చిన రోజులు' గుర్తొచ్చి... పైకే నవ్వేస్తోన్న చంద్రవద నని ఓరగా చూశాడు భాస్కర్.

బ్రతికుండగానే రైగర్‌మోర్టిస్ తగిలిన దాన్లా... ఆటోదిగి దగ్గర కొస్తోన్న పెళ్ళాన్ని చూసి మనసులో గుక్కపట్టినా... ఇప్పుడిప్పుడే నార్మల్ కొస్తూంటే...కూర్చోవటం కష్టమైంది భాస్కర్‌కి.

సినిమా అయ్యేలోగా... మధ్యమధ్య కొన్ని సన్నివేశాలు చూస్తున్నాడో లేదో... అనే ఆదుర్దాలో చంద్రవదన అతణ్ణి గిల్లుతున్నా... తలభుజానికి ఆన్చుతున్నా నిర్వికారంగా కూర్చోవాల్సి అతనికి తాతలు దిగొచ్చారు... సినిమా ట్రాన్సులోపడి అలా చేస్తోందని భాస్కర్ భావన!

★ ★ ★

"రోజులో ముప్పాతిక భాగం సంపాదన నిమిత్తం ఎందుకు ఖర్చు పెడ్తున్నాం మనం?" అడిగింది.

కాస్సేపటికి చెప్పాడు. "బహుశా... మన పిల్లల భవిష్యత్తు భద్రం చెయ్యటానిక్కావచ్చు."

అంత సీరియస్గా... మొహాలు గంట్లు పెట్టుకుని సంభాషించుకోవటం ఐదేళ్ళలో అదే ప్రథమం.!

"నేనెక్కువగా కష్టపడ్తున్నానని అన్లేను

---

| | |
|---|---|
| పుట్టింది | : కాకినాడలో.... |
| పెరిగింది | : నిజామాబాద్‌లో... |
| విద్యార్హతలు | : ఎమ్మెస్సీ,ఎమ్మే(ఇంగ్లీష్-లిట్),బి.ఇడి., |
| వృత్తి | : లెక్చరర్... |
| ప్రస్తుత నివాసం | : నిజామాబాద్. |

సర్వకాల సర్వావస్థల్లోనూ మనిషినీ, మనసునూ పీల్చి పిప్పిచేసేది 'బాధ'! బాధని కసితో జయించాలి తప్ప తీరికూర్చుని దాన్నే పీకల్లోతుగా ప్రేమిస్తూ జీవచ్ఛవాలై పోకూడదనేది నా అభిప్రాయం!

అలాగే....

ఆహ్లాదాన్ని పంచే సాంగత్యాన్నీ... సాహిత్యాన్నీ...సంఘటనల్నీ... అపురూపంగా చూస్కోవటం నా కత్యంత ప్రియమైన విషయం!

పూజ్యులైన అమ్మ నాన్నగార్లకూ, బహుమతి తో ప్రోత్సహించి.. ఆనందాన్ని అంబరాన్ని దాటించిన సంపాదక వర్గానికీ, ప్రియ పాఠకులకూ, మిత్రులకూ కృతజ్ఞతాభివందనాల్తో...

-జానకిరాజ్..

గాని... నాకొచ్చే రెండువేల కోసం కాకిలా లెక్చర్లిచ్చి... 'అట్టే మాట్లాడ్తే...రేప్ చేస్తామేవ్...!' అనే స్టయిల్లో చూసే స్టూడెంట్స్‌ని భరించీ... గూటికి చేర్దామని సిటీబస్సెక్కితే... నాల్గుదిక్కుల్నుండీలిత్రల్లా ఐక్యం ఐపోదామన్నట్టు పడే మృగాలకి... మనసుచచ్చి... శారీరకంగా మానసికంగా నలిగిపోయి నేనింటికొస్తే... ప్రత్యక్షంగా... పరోక్షంగా నీ నుండి నాక్కాస్త మనశ్శాంతి దొరికి ఎన్నాళ్ళయిందో తెల్సా?"

ఆ గొంతులో భావానికి కరిగినీరైపోయి... భార్యని దగ్గరికి లాక్కున్నాడు.

"సరేగానీ...నన్నెందుకంతగా ప్రేమిస్తున్నావో... కారణం చెప్తావా?"

చాలాసేపు స్పష్టమైన జవాబు దొరక్క సతమతమైంది.

"బహుశా... నా నవ్వు మొహం నీ అటెన్షన్ డ్రా చెయ్యటాన్కి ఉపయోగపడుంటుంది... కాదన్ను. సబ్‌కాన్షస్గా నీ మనసు వేస్కున్న తూకంలో నాప్రేమ... నీ తల్లిదండ్రుల ప్రేమకి సమానంగా తూగివుంటుంది! ముఖ్యంగా... వాళ్ళ దగ్గరున్నప్పటి భద్రతనే నా దగ్గరా ఫీలయ్యుంటావ్! అందుకే కదూ... వాళ్ళని కాదని నాకోసం రాగలిగావ్?"

గుండెలో కొట్టుకులాడ్తోన్న విషయం కాస్తా అతని నోటంట విన్పించేసరికి ఔనంటూ అయోమయంగా తలూపింది

"మరి అలాంటి భద్రతనే ప్రతి మగాడు భార్యనుండి ఆశిస్తాడని మర్చిపోయావేం?" అడిగాడు.

అటూ.. ఇటూ.. తిరిగి తన తలకాయే రోట్లోకొచ్చింది!

"పిచ్చిగా వాక్కు... బాధ్యత మర్చిపోయింది నువ్వు! నీకీమధ్య సంఘసేవ ఎక్కువైపోయింది... అందులో ఆడపిచ్చి మరీను! పైగా నన్నంటావ్?" ఎదురు గయ్యిమంది.

"నీ మొగుడి అందానికి ఆడాళ్ళంతా బొక్కబోర్లా పడ్తారని నువ్వనుకోగానేసరా?- అందాన్ని ప్రతిమనిషీ నీ కోణంలోంచే చూసిలెక్క కడ్తారనుకుంటే నీ ఖర్మ!

అఫ్‌కోర్స్ రమా పాండేని వాళ్ళింటికాడ బైక్ మీద దింపాను! ఆవిడ కంగారు చూశాక జాలేసి లిఫ్టిస్తానన్నాను. ఆవిడ అవసరం ఏమై ఉంటుందో సాటి ఆడదానిగా తెలుసుకునే పని లేదా?

ఇహ ప్రణయవల్లి ఆంటీవిషయం... ఆవిడకి నువ్వు చేసే వెజ్‌కట్లెట్లంటే పరమపిచ్చి. ఎప్పుడు మాట్లాడబోయినా కరుస్తావనీ... రెండుసార్లు ఆవిడకళ్ళముందే నన్ను బైటుంచి తలుపేస్కున్నావనీ నామీద విపరీతంగా జాలిపడ్తుంది!"

అతనలా మరోరూట్లో వాదిన్తూంటే తెల్లమొహం వేస్కుని చూస్తోంది చంద్రవదన.

"చందూ... నేతెచ్చిన ముక్కుపుడక ఎవర్కోతెల్సా?... వచ్చేవారం సరితకి బారసాలనీ... నిన్నూ నన్నూ రమ్మని ఆరోజు పెద్దమ్మ ఫోన్ చేసింది! అ రోజు మీ కాలేజ్ డే మూలంగా నీకు ఇంటికి రావడం లేటవుతుందన్నావు.

అది గుర్తొచ్చి... ఎనిమిదింటికే గిఫ్ట్ సెలక్షనయిపోయినా ఎలా వస్తావో అని నీకోసం అంతదూరం వెళ్ళాను.

లోపలికి నీ కోసం కబురెడితే... చాలా సేపటికి నీ కొలీగ్ ఎవరో వచ్చి... నీకు వంట్లో బాలేదని ఇంటికెళ్ళి పోయావని చెప్పింది! తీరా ఇంటికొస్తే... నన్నెంత ఏడ్పించావో తెల్సా?"

పెద్దగా వెక్కిళ్ళు వినబడి గాభరాతో చెప్పడం ఆపాడు భాస్కర్.

బిర్లా మందిర్ కొచ్చేవాళ్ళు ఆగి తమవంక వింతగా చూస్తోన్న విషయం గమనించేసరికి సిగ్గేసింది భాస్కర్‌కి.

"నిన్నేదో కొట్టి చంపేస్తున్నాననుకుంటున్నారు జనం! ఏడవకే పిచ్చీ!" బ్రతిమాల్డంలోకి దిగాడు.

"అప్పట్లో జ్ఞానిలా వెధవ చూపులు విసిరి ముంగిలా ఉండకపోతే... తిన్నగా చెప్పేద్వొచ్చుగా... చివరకు అన్నివిధాలా నేనే వాంప్‌నై పోలా?" వెక్కుతోంది చంద్రవదన.

"ఒక్కోసారి ఊపిరందక చస్తానేమో అన్పించేంత తీవ్రంగా ప్రేమిస్తావ్! అంతట్లోనే ఉరిపోస్కుందామన్పించేలా చెండుకు తింటూంటే... ఈ క్రేనియంలోది కాస్త అడ్జస్టవ్వద్దే వెర్రి వదనా?"

ఎప్పట్లా ఆ చెవినుండి ఈ చెవిదాకా నవ్వుతూ అంటున్నాడు.

"ఓస్నీ... ఎంతమసి పూసి మారేడుకాయ చేస్తుందీ మనసు..." అనుకుంటూంటే...తనామధ్య... ఆసందర్భపుటాలోచన అనుకున్న ప్రశ్నకి సమాధానం దొరికినట్టయింది.

"మొన్న నీ పుట్టిన రోజునాడు నీ చేత్తో స్వీటిచ్చేది పోయి... నే తెచ్చిన గిఫ్ట్ పాకెట్ని విప్పయినా చూడ కుండా మొహానికొట్టి మూతిపచ్చడి చేశావు! నిజా నికారోజే చచ్చిపోయి ఉండేదానివి నాచేతిలో... పోన్లే ఇంకో ఛాన్సిద్దామని వదిలేశాను.

అన్నట్టూ ఆ రోజు నీకిద్దామని బర్త్‌డే గ్రీటింగ్స్ కొన్నారు కదా మీ మేల్‌స్టాఫ్ ఆ తర్వాత వాళ్ళ భార్యలు నీలాగే వాళ్ళని అనుమానంతో కాల్చుకు తిన్నారట నీకా విషయం తెలుసా!"

వెక్కిరిస్తున్నాడని వేరే చెప్పాలా?

"అయినా... పోయి... పోయి పీనాటుబో అంశతో ఎట్లాకన్నారే మీ అమ్మా బాబూ నిన్ను?"...

"ఏమండీ, ఆంధ్రా బ్యాంక్‌కి ఎలా వెళ్ళాలండీ?"
"నడిచివెళ్ళాలండి"
-వాగేంద్ర,
మెదక్.

తెగ ఆశ్చర్యపోతూ కళ్ళు పెద్దవి చేస్తూ మాట్లాడ్తోన్న భాస్కర్ని చూస్తే ఒళ్ళు మండి మొహం చింతపిక్కలా చేస్కుని లేచినుంచుంది!

"నేను వెళ్తాను!"

ఒక్కంగలో ఆమె జబ్బ పుచ్చుకుని ఆపేశాడు.

"అసలేంటి నీ ఉద్దేశ్యం? ఇప్పటిదాకా నవరసాలూ అభినయించి, నీ మానాన నువ్వు అధాట్నపోతే వెధవసంతకి బేరం కుదర్లేదనుకోరూ చూసే జనం."

ఓసారి చుట్టూ చూశాక అతడన్నది నిజమన్పించినా "నాకు ఇంటికి పోవాలనుంది!" మొండిగా అంది.

"హోటల్లో భోంచేసెల్దాం!"

తల అడ్డంగా తిప్పింది.

"పోనీ అసలు నిన్నెందుకు సిన్మాకి, షికారుకి పిల్చానో తెల్సుకోవాలని లేదా?"

కళ్ళెగరేసింది చెప్పమన్నట్టు.

"ఇష్టం... ఇష్టం అంటూ నువ్వు నాచేత ఫీజు కట్టించిన ఎం.బి.ఎలో ఫస్ట్‌క్లాసొచ్చింది...కావాలంటే చూస్కో..."

జేబులోంచి మెమో తీసి కళ్ళముందు ఎంతసేపూపినా ఎక్స్‌ప్రెషన్ మార్చక... అదేపిడత మార్కు ఫేస్తో నిలబడేసరికి ఉక్రోషం పట్టలేక అరిచాడు.

"నా ఉద్యోగం పర్మనెంటయింది తెల్సా?"

"ఓసింతేనా? ఇంటికిరా- నేనూ నీతో పాటు సిన్మాకీ...షికారుకీ ఎందుకొచ్చానో చెప్తాను!"

చంద్ర కులుకుతూ-

చకచకా ఇంటిదారి పడ్తూంటే ఈసారి నిజంగానే బిక్కమొహం వేశాడు భాస్కర్.

★ ★ ★

ఆ రాత్రి...

'అంతా భ్రాంతియేనా... జీవితాన వెలుగింతేనా?' అని పాడుకుంటూ గూటికి చేరిన భాస్కర్... ఎందుకో నిర్ఘాంతపోయి కెవ్వుమన్నాడు.

చంద్రవదనల్లా... మన్మథసదనమై ఊపిరాడనివ్వక అతణ్ణి నిర్దాక్షిణ్యంగా చంపేసింది!

★